06ATP27_06ATP27.qxd 06-02-2026 PM 10:13 Page 1



## ఇంటింటా యూనిఫైడ్ సర్వే

### ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ సర్వేలో బిజీ బిజీ

అగళి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



ఇంటింటా సర్వే నిర్వహిస్తున్న ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ

ప్రభుత్వం ప్రత్యేకంగా రాష్ట్ర వ్యాప్తంగా యూనిఫైడ్ సర్వే నిర్వహిస్తోంది. అందులో భాగంగా అగళి మండలంలో అన్ని పంచాయితీ పరిధిలో ఈ సర్వే కొనసాగోతోంది. ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ శుక్రవారం ఈ సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆలూడి గ్రామంలో ఇంటి వద్దకువెళ్లి సర్వేను పరిశీలించారు. ఇళ్లల్లో ఎంత మంది ఉన్నారు. వారి ఆర్థిక స్థితిగతులు ఏమిటి, వారి జీవనోపాధులు ఎలా ఉన్నాయి, అన్నదానిపై ప్రత్యేకంగా సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో ఎంపిడిఓ గంగాధర్, అన్నిపంచాయితీ కార్యదర్శిలు పాల్గొన్నారు. కార్యదర్శిలు సురేష్, ఆనంద్,రంగనాథ్,మహేష్, జీవరత్నం,రాజునాయక్, పరమేష్ పాల్గొన్నారు.

## చెలిమి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో వేప చెక్క, వేప నూనె పంపిణి



వేప చెక్క, వేప నూనె పంపిణీ చేస్తున్న దృశ్యం

రామగిరి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

టింబక్టు కలెక్టివ్ సంస్థ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న చెలిమి కార్యక్రమం – రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్‌లో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా, రామగిరి మండలంలోని రామగిరి, గ్రామంలో వేప చెక్క, వేప నూనె పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా రామగిరి మండలం లోని రామగిరి, పోలేపల్లి , దుబ్బార్లపల్లి, శేషం పల్లి గ్రామాలకు చెందిన మొత్తం 100 మంది రైతులకు ఒక్కొక్కరికి 80 కిలోల చొప్పున మొత్తం 8 టన్నుల వేప చెక్కతో పాటు 1 టన్ను వేప నూనెను పంపిణీ చేశారు. ఈ పంపిణీ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు చేపట్టబడింది. ఈ సందర్భంగా టింబక్టు కలెక్టివ్ సంస్థ ఎకాలజీ ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, రసాయన ఎరువులు మరియు పురుగుమందుల అధిక వినియోగం వల్ల భూమి సారం తగ్గిపోతూ ప్రకృతి తీవ్రంగా నష్టపోతోందని తెలిపారు. అందుకే రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వైపు ముందుకు రావాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ చెలిమి రవి కల్పవల్లి సీఈఓ చిరంజీవి, ఫార్మింగ్ కోఆర్డినేటర్ సన్నప్పయ్య, మహిళా శక్తి సొసైటీ సీఈఓ కాంచన, ధరణి సొసైటీ అధ్యక్షురాలు సుజాతమ్మ, కార్యకర్తలు ముత్యాలయ్య, శెట్టిపల్లెప్ప, సీఆర్పీలు అయిన వెంకట రెడ్డి, వెన్నెల, వసుంధర, రైతులు పాల్గొన్నారు.

## అందరి అభిప్రాయాలతో ముందుకు వెళ్దాం

### యాదవ సంఘం మండల అధ్యక్షులు జి మహేష్ యాదవ్

సోమందేపల్లి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



గంగ పూజ నిర్వహిస్తున్న యాదవ సంఘం నాయకులు



సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న యాదవ సంఘం నాయకులు

మండలంలోని యాదవులందరి అభిప్రాయాలతో ఐకమత్యంతో ముందుకు వెళ్దామంటూ మండల వేణు మాధవ యాదవ వెల్ఫేర్ సొసైటీ సంఘం అధ్యక్షులు జి మహేష్ యాదవ్ పేర్కొన్నారు మండల కేంద్రంలోని హిందూపూర్ రోడ్డు నక్కలగుట్ట హంద్రీ నీవా కాలువ పక్కన శ్రీకృష్ణుడి గుడి, కళ్యాణ మండపం నిర్మాణం స్థల ప్రాంగణానికి విద్యుత్ సర్వీస్ తీసుకోవడం విద్యుత్ అధికారులు విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడం యాదవ సంఘం నాయకులు బోరు వేయడం,నీరు,గంగాదేవి అత్యధికంగా తోడు కావడం బోరుకు మోటర్ ను అమర్చి శుక్రవారం 9 గంటలకు గంగపూజ కార్యక్రమం నిర్వహించుకుని పూజలు జరపడం జరిగింది స్వీట్లను పంచుకొని స్టార్టర్ గ్రీన్ బటన్ నొక్కి మోటార్ ఆన్ చేయడం స్వచ్ఛమైన నీరు రావడంతో తమ ఆనందోత్సవాన్ని ఒకరికొకరు పంచుకొన్నారు ఈ సందర్భంగా మండల యాదవసంఘం గౌరవసలహాదారులు జిపి నరసింహు లుయాదవ్, అధ్యక్షులు మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్, ప్రచార కార్యదర్శి రమేష్ యాదవ్, నాయకులు అంజి యాదవ్ , ఉపేంద్ర యాదవ్ , మైలారి యాదవ్ ,మాజీ ఉపాధ్యక్షులు ముత్యాల యాదవ్, యూత్ అధ్యక్షులు మైలారి యాదవ్, సహాయ కార్యదర్శి ఓబులేష్ యాదవ్,యూత్ ప్రచార కార్యదర్శి నాగరాజ్ యాదవ్, మహిళలు అనిత, మంజుల, సుకన్య, మంజులమ్మ తదితర యాదవ కులస్తులు పాల్గొన్నారు.

## దివ్య ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున గర్భిణీ స్త్రీలకు ఉచిత భోజన వసతి

పరిగి ఫిబ్రవరి 6(ప్రభాతవార్త ):



భోజనం వసతి కల్పిస్తున్న దృశ్యం

పరిగి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు నిర్వహించే ఉచిత హెల్త్ చెకప్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 60 మంది గర్భిణీ స్త్రీలు ఇతరులు 20మంది కి దివ్య ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత , హైకోర్టు అడ్వకేట్ మరియు బిజెపి నాయకులు పరిగి వేణుగోపాల్ రావు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 2018 సంవత్సరం నుండి తన కూతురు దివ్య పేరున దివ్య ఎడుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్టు స్థాపించి భోజనాలు కల్పించామని ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని అలాగే, ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం నాకు దేవుడిచ్చిన వరంగా భావిస్తున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ల బృందం మరియు వేణుగోపాల్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

## తత్కాల్‌లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షఫీజు చెల్లించండి..

### 1000 అపరాధ రుసుముతో 12వ తేదీలోపు

కొత్తచెరువు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త.

2026 సంవత్సరం మార్చి/ ఏప్రిల్ లో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి రెగ్యులర్, తప్పిన విద్యార్థులు, పరీక్షా రుసుము (ఫీజు)ను తత్కాల్ ద్వారా చెల్లించాలని విద్యాశాఖ అధికారి జి కృష్ణప్ప తెలిపారు. 1000 రూపాయలు అపరాధ రుసుము తో ఈనెల 12వ తేదీ లోపు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.ఆర్ మరియు ఇతర వివరములు ఆన్లైన్లో సబ్మిట్ చేయాలని తెలిపారు.

## జగరాజుపల్లి గ్రామంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే



యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము ఫిబ్రవరి 6 ప్రభాతవార్త;

పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి గ్రామంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమాన్ని అధికారులు విస్తృతంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని ప్రత్యక్షంగా సందర్శించి కుటుంబ సభ్యుల సంఖ్య, వయస్సు, వృత్తి, ఆదాయ వివరాలు, ఆధార్, రేషన్ కార్డు, ఆరోగ్య బీమా, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందుతున్న వివరాలను సమగ్రంగా విచారించి నమోదు చేశారు. అలాగే పశుసంపదకు సంబంధించి గృహాల్లో ఉన్న పశువుల సంఖ్య, జాతి, ఆరోగ్య స్థితి, టీకాల వివరాలు వంటి అంశాలను కూడా పరిశీలించి సంబంధిత రికార్డులతో సరిపోల్చారు. సేకరించిన సమాచారాన్ని తక్షణమే ఆన్లైన్ విధానంలో నమోదు చేస్తూ, భవిష్యత్తులో అవసరమైన నివేదికల తయారీకి ఉపయోగపడేలా డేటాను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సర్వే ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడం, అలాగే తప్పులేని డేటాబేస్‌ను రూపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ సుబ్బదాసు పాల్గొని సర్వే ప్రక్రియను పరిశీలించగా, స్థానిక వెటర్నరీ అసిస్టెంట్ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో సహకరించినట్లు తెలిపారు.

## హుండీ లెక్కింపు ద్వారా రెండు లక్షల 41 వేల ఆదాయం

అమరాపురం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



హుండీ లెక్కింపు దృశ్యం

మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి సిద్దేశ్వర స్వామి దేవాలయం నందు శుక్రవారం దేవదాయ శాఖ ఈవో నరసింహారాజు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి రెండు లక్షల 41 వేల రూపాయలు ఆదాయం సమకూరినట్లు దేవదాయ శాఖ ఈవో నరసింహారాజు ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరాపురం ఎస్సై వలీభాష, ఏఎస్ఐ రామాంజనేయులు, సర్పంచ్ తిప్పేస్వామి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజు, స్థానిక టిడిపి నాయకులు కుమార్ స్వామి, తిప్పజ్జ, గొల్లమారనపల్లి రామచంద్రప్ప, కృష్ణమూర్తి, శివకుమార్, ఓంకార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిలో ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ఆటో

### -ముగ్గురికి గాయాలు, ఒకరు జిల్లా కేంద్రానికి తరలింపు



తీవ్రంగా గాయపడ్డ ఆంజినేయులు





గాయపడిన బాలాంజినేయులు , మాదమ్మ

ఉరవకొండ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

పట్టణ శివారు ఈద్గా మైదానం ముందు అనంతపురం–బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో శుక్రవారం ఉదయం జరిగిన ప్రమాదంలో ద్విచక్రవాహనాన్ని ఆటో ఢీకొనడంతో ముగ్గురు గాయపడ్డా రు. విడపనకల్లు మండలం చీకలగుర్కి గ్రామానికి చెందిన అన్నదమ్ములు, ఆంజినేయులు, బాలాంజినేయులు ద్విచక్రవాహనంలో ఉరవకొండ వస్తుండగా ఈద్గా మైదానం ముందుగల పంక్చర్ షాపులో ఆటోకు గాలి పెట్టించుకొని ఆటోను ఒక్కసారిగా రోడ్డుపైకి తీసుకెళ్లగా ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. దీంతో ద్విచక్రవాహనంలోని ఆంజినేయలు, బాలాంజినేయులుతోపాటు ఆటోలో ప్రయాణిస్తున్న విడపనకల్లుకు చెందిన వ్యవసాయ కూలీ మాదమ్మ గాయపడ్డారు. 108 అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకొని వారిని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించింది. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం తీవ్రంగా గాయపడిన ఆంజినేయులును వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం 108లో జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఘటనపై యుపీఎస్ పోలీసులు ఆరా తీస్తున్నారు.

## ప్రతి ఇంటికి తాగునీటి సరఫరా అందించడమే లక్ష్యం..!

ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



క్రాస్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో సాయి మనోహర్

వేసవి కాలంలో ప్రతి ఇంటికి తాగునీటి సరఫరాను అందించడం లక్ష్యంగా గ్రామ పంచాయతీలలో చేతి పంపులను, తాగునీటి బోర్లను మరమ్మతు చేయడానికి శ్రీకారం చుట్టినట్లు ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో క్రాస్ కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, డిప్యూటీ ఎంపీడీవో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సివిపి బృందం మరియు స్థానిక ప్రజా ప్రతినిధుల పాల్గొన్నారు. పనిచేయని చేతి పంపులను గుర్తించి తక్షణ మరమ్మత్తు కోసం ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. నిర్వహణ పనులను వేగవంతం చేయడానికి వేగవంతమైన ప్రతిస్పందన బృందాలను ఏర్పాటు చేసామన్నారు. రోజువారీ పర్యవేక్షణ పురోగతిని ట్రాక్ చేస్తుంది మరియు పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర సిబ్బందితో కలిసి స్థానిక సంఘాలతో సమన్వయం చేసుకుని సమర్థవంతమైన అమలును నిర్ధారిస్తారని తెలిపారు. మండలంలోని ప్రతి నివాసానికి సురక్షితమైన తాగునీటిని అందించడానికి ఈ కార్యక్రమం ప్రాధాన్యత ఇస్తుమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లెల వద్ద కొలింపల్లి వాసుకి తీవ్ర గాయాలు

గోరంట్ల ఫిబ్రవరి 6 ప్రభాత వార్త

మండలంలోని కొండాపురం పంచాయతీ పరిధిలోని మల్లెల గ్రామం వద్ద శుక్రవారం ద్విచక్ర వాహనం బోల్తాబడ్డ సంఘటనలో కొలింపల్లి గ్రామానికి చెందిన మోహన్ తీవ్ర గాయాల పాలయ్యారు. తీవ్రంగా గాయపడ్డ వ్యక్తిని గోరంట ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైనవైద్యం కోసం హిందూపురం తరలించారు. వివరాల్లోకెళితే మండలంలోని వానవోలు పంచాయతీ పరిధిలోని కొలింపల్లి గ్రామానికి గంగులప్ప కుమారుడు మోహన్ తన ద్విచక్ర వాహనంలో మల్లెల గ్రామం మీదుగా గోరంటకు వస్తున్న నేపథ్యంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు. పోలీసుల దర్యాప్తులో మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది.

## జిల్లా పరిషత్‌లో విలీనం చేయవద్దు విలీనం చేస్తే మూతపడినట్లే

### మంత్రి సత్యకుమార్‌కు విన్నవించుకున్న సత్యసాయి కార్మికులు

బత్తలపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



మంత్రి సత్య కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సత్యసాయి కార్మికుల

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని శ్రీసత్యసాయి నీటి సరఫరా పథకం బోర్డు ఆధ్వర్యంలో సరైన నిర్వహణలో ఉన్న పథకములను జిల్లా పరిషత్తు పరిధిలోనికి మళ్లించవద్దని, అలా జరిగితే శ్రీసత్యసాయి నీటి పథకము మూసివేయడమే అవుతుందని సత్యసాయి నీటి పథకం కార్మికులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ ను కలిసి విన్నవించుకున్నారు. శుక్రవారం బత్తలపల్లిలో మంత్రి సత్యకుమార్ను కలిసి కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ 25 సంవత్సరాల పాత స్కీం అయిన ప్పటికీ నేటికీ తగినంత పరిమాణంలో, స్వచ్ఛమైన నీటిని అందిస్తున్నామన్నారు. ఏన్నో స్కీంలకు ఆదర్శంగా నిలిచి, ప్రత్యేకత చాటేటట్లు నడుస్తోందన్నారు. ఇలాంటి పథకమును జిల్లా పరిషత్తులో విలీనం చేయడానికి, గ్రామీణ నీటి సరఫరా రాష్ట్రస్థాయి అధికారులు చాలా కాలము నుంచి ఈ పథరముపై అపసవ్యదిశలో ఆలోచిస్తున్నారని ఆయనకు వివరించారు. మిగిలిన జిల్లాలలో ఉన్న నీటి పథకములకు. శ్రీసత్యసాయి నీటి పథరము నిర్వహణకు చాలా తేడా ఉన్న విషయాన్ని వారు గమనించినట్లు లేకన్నారు. గతంలో ఇలాంటి ప్రయత్నం చేసి విరమించుకున్నారన్నాడు. అప్పటి ప్రజా ప్రతినిధులు జోక్యంతో మెమో విరమించి, బోర్డుకు రూ. 31 కోట్లు బడ్జెట్ కేటాయించారన్నారు. ఇప్పుడు మళ్లీ గత నెల 29న అలాంటి మెమో గ్రామీణ నీటి సరఫరా చీఫ్ ఇంజనీర్ జారీ చేసినట్లు ఆయన దృష్టికి తీసుకు వచ్చాడు. ఇంత వరకు బాగా నడుస్తున్నప్పటికీ బోర్డుతో సంప్రదింపులు లేకుండా రాష్ట్రస్థాయి అధికారులు ఇలా నిర్ణయం తీసుకోవడం సరైనదికాదన్నారు. 2021లో నిర్వహణ నుంచి ఎల్డండి వైదొలిగిందన్నారు. బాబా వందవ జన్మదిన సందర్భంగా కేవలం పుట్టపర్తికే రోజుకు 8 మిలియన్ లీటర్ల స్వచ్ఛమైన నీటిని సరపరా చేయగలిగామన్నారు. నిర్వహణ బోర్డు చేతిలో నుంచి జిల్లా పరిషత్తులోనికి వెళ్లితే పదకము మూత పడే పరిస్థితి ఉంటుందని "భాధిస్తున్నాదన్నారు. కార్మికులుగా శ్రీసత్యసాయి నీటి పథకం బోర్డు నిర్వహణలో మేము ఉండడం వలన కార్మిక చట్టాల మేరకు ప్రయోజనములు ఉన్నాయన్నారు. కానీ జిల్లా పరిషత్తు. గ్రామీణ నీటి సరఫరాలో అలాఉండదన్నారు. కనుక ఏకార్మికుడుకూడా శక్తిమేరకు పని చేయలేరన్నారు. దాని వల్ల సరైన నిర్వహణ ఉండదన్నారు. ఇందుకు స్పందించిన మంత్రి మాట్లాడుతూ సీఎం, డిప్యూటి సీఎంల దృష్టికి తీసుకువెళ్లి అలా జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా సత్య సాయి కార్మికులు పాల్గొన్నారు.

## హక్కుదారులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు- ఆర్డీవో సువర్ణ

బుక్కపట్నం, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త



ఈ-కేవైసీ నిర్వహణ తీరును పరిశీలిస్తున్న ఆర్డీవో సువర్ణ

భూ హక్కుదారులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం కృష్ణాపురం గ్రామము నందు ఆర్ డి ఓ పి.సువర్ణ ఆధ్వర్యములో గతములో రీ సర్వే జరిగిన కృష్ణాపురం గ్రామము లో డ్రాఫ్ట పట్టా దారు పాసు పుస్తకాలు పంపిణీ నిమిత్తము సరిగా వున్న భూములు వివరాలు గల రైతులు నుండి ఈ కేవైసి చేయించారు. ఈ కార్యక్రమములో తహశీ ల్దార్ నరసింహులు, పెద్దన్న వి ఆర్ ఓ, ఈ.డి.యం.షేక్షా వలి, సచివాలయ సిబ్బంది, నారాయణ స్వామి, కటారు గంగాధర్, అప్పస్వామి నాయుడు , టిడిపి నాయకులు పాల్గొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఏ కంపెనీ బైకు కావాలో ముందుగా ఆర్డర్ తీసుకుని దొంగతనం

### ఆర్డర్ ఇచ్చిన బైకులనే దొంగలించి తక్కువ ధరకు విక్రయం ఇద్దరు బైకు దొంగల అరెస్టు.. 12 బైకులు స్వాధీనం పరారీలో ప్రధాన నిందితుడు



దొంగల నుంచి స్వాధీనం చేసుకున్న 12 ద్విచక్రవాహనాలు

ధర్మవరం టౌన్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



బైకు దొంగల అరెస్టు చూపుతున్న డీఎస్పీ హేమంత్ కుమార్, టూ టౌన్ సీఐ రెడెప్పలు

మారుమూల గ్రామాలలో ప్రజలకు తక్కువ ధరకు బైకులు ఇస్తామని చెప్పి వారికి ఏ కంపెనీ బైకు కావాలో అడిగి మరీ అలాంటి బైకును దొంగతనం చేసి తక్కువ ధరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 12 బైకులను స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ హేమంత్ కుమార్, టూ టౌన్ సీఐ రెడ్డెప్పలు తెలిపారు. పట్టణంలోని టూ టౌన్ పోలీసే స్టేషన్ లో శుక్రవారం ఇద్దరు బైకు దొంగల అరెస్టు చూపించారు. ఈ సందర్భంగా డీఎస్పీహేమంత్‌కుమార్ మాట్లాడుతూ.. తక్కువధరకు బైకులు అమ్ముతామని గ్రామీణప్రాంతాల్లోని ప్రజలకుఆశచూపిన ముగ్గురు దొంగలముఠా సభ్యులు గ్రామస్థులు ఏ కంపెనీ బైకు కావాలని చెబుతారో ఆ కంపెనీ బైకులను దొంగతనం చేసేవారు. అవసరమైన మాడళ్లకు ముందుగా ఆర్డర్ తీసుకుని ఆ కంపెనీకి చెందిన పాత బైకులు, చెడిపోయిన లాక్స్ ఉండే బైకులను లక్ష్యంగాచేసుకుని డమ్మీకీస్ ఉపయోగించి బైకులను దొంగతనం చేసేవారు. ధర్మవరంపట్టణంతోపాటు పరిసరప్రాంతాలు, హిందూపురం, అనంతపురం, తాడిమర్రి పోలీస్‌స్టేషన్లలోకూడా బైకులదొంగతనాలు కేసులు నమోదయ్యాయి. దీంతో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు టూ టౌన్ సీఐ రెడ్డెప్ప ప్రత్యేక బృందంతో పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో బైకు దొంగతనాలు చేసే పట్టణంలోని ఇందిరానగర్ కు చెందిన సాకే మల్లికార్జున, ముదిగుబ్బ ఓల్డ్‌టౌన్‌కుచెందిన మద్దినేనినాగరాజులను అరెస్టు చేశామన్నారు. మరో ప్రధాన నిందితుడు అనంతబాబు పరారీలో ఉన్నాడని తెలిపారు. త్వరలో అనంతబాబులను అరెస్టు చేసి దొంగతనాలకు సంబంధించిన పూర్తి నెట్వర్క్‌తోపాటు ఇంకా ఎన్నివాహనాలు దొంగతనాలు చేశారన్నది తేలుస్తామని తెలిపారు. ప్రజలు సరైన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, చట్టబద్ధమైన పత్రాలు లేకుండా ఎలాంటి వాహనాలను కొనుగోలు చేయరాదన్నారు. ఎవరైనా తక్కువ ధరకు, పత్రాలు లేకుండా వాహనాలను అమ్మేందుకు ప్రయత్నిస్తున్నట్లు అయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నెంబర్ ప్లేట్లులేని వాహనాలు కొన్నా, అమ్మినా ఇద్దరి మీద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బైకు దొంగలను అరెస్టు చేయడంతో చాకచక్యం ప్రదర్శించిన టూ టౌన్ సీఐ రెడ్డెప్ప, ఏఎస్ఐలు దోనాసింగ్, బాబురావు, సిబ్బంది శీన,షాకీర్, రాజప్ప తదితరులను డీఎస్పీ అబినందించారు.

## రాష్ట్రంలోనే 5వ స్థానంలో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

-ప్రహరీ గోడలేక ఆక్రమణలు, రక్షణలేక ఇబ్బందులు తప్పడంలేదు
-గత ఏడాదితో పోల్చితే రెట్టింపు సంఖ్యలో పెరిగిన విద్యార్థులు
-దాతలు సహకరిస్తే విద్యార్థులకు మధ్యాన్నం భోజన సదుపాయం
-విలేఖరుల సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ



డ్రోన్ టెక్నాలజీ కోర్సులో విద్యార్థినులకు ఇస్తున్న శిక్షణను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ సిబ్బంది

ఉరవకొండ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ

నాక్ ఏ గ్రేడ్ గుర్తింపు పొందిన కళాశాలల్లో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాష్ట్రంలోనే 5వ స్థానంలో నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి. ఆదినారాయణ తెలిపారు. పట్టణంలోని స్థానిక కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం పలు విషయాలను వెల్లడించారు. కళాశాలలో గత ఏడాది విద్యార్థుల సంఖ్య 140 కాగా ప్రస్తుతం 270కు చేరిందన్నారు. కళాశాలలో బీఎస్సీ, బీకాం, బీఏ కోర్సులతోపాటుజేకేవస్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, పీఎం ఉష కింద కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ఇటీవలే గుంతకల్లు ఎస్‌కేపీ డిగ్రీ కళాశాల సహకారంతో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సు విజయవంతంగా పూర్తి కాగా ఐదు రోజుల డ్రోన్ టెక్నాలజీ, సాయిల్ టెస్టింగ్ కోర్సులు విద్యార్థినుల కోసం కొనసాగుతున్నాయన్నారు. కళాశాలలో 60శాతం ఉత్తీర్ణత నమోదు అవుతోందని దాన్ని మరింత పెంచడానికి అధ్యాపకుల బృందం విశేషంగా కృషి చేస్తోందన్నారు. కళాశాల చుట్టూ ప్రహరిగోడ లేకపోవడంతో విలువైన మైదానం ఆక్రమణలు అధికమతువున్నాయని, విద్యార్థులకు రక్షణ కరువైందన్నారు. కళాశాలలో చదువుకొంటున్న వారందరూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన విద్యార్థులేనని అందులో అనేకమంది మధ్యాన్నం పూట ఖాళీ కడుపులతో ఉంటున్నారని వారందరికీ మధ్యాన్నం భోజన సదుపాయం కల్పించాలని ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. దాతలు ఎవరైనా ముందుకొచ్చి సహకరిస్తే తమ ఆలోచన ఆచరణలోకి వస్తుందన్నారు. క్రీడల్లో కళాశాల విద్యార్థులు బాగా రాణిస్తున్నారని పలువురు జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటూ విశేష ప్రతిభ కనబరుస్తున్నారని ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ వివరించారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## జగన్ కోసం వైకాపాశ్రేణులు సైనికుల్లా పని చేద్దాం

### మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు.. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయండి పార్టీ పరశీలకుడు రమేష్ రెడ్డి, ఇంచార్జ్ ఈరలక్కప్ప



మాట్లాడుతున్న వైకాపా నాయకుల దృశ్యం

అమరాపురం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని హేమావతి గ్రామంలో వైఎస్ఆర్సిపి మండల సమీక్ష సమావేశాన్ని మండల వైకాపా కన్వీనర్ త్రిలోక్నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం పార్లమెంట్ పరిశీలకుడు రమేష్ రెడ్డి, మడకశిర నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఈరలకప్ప, మండల పరిశీలకులు వైసి గోవర్ధన్ రెడ్డి, టీ శ్రీరాములు, కోడిపల్లి కామరాజు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర బిసి విభాగ ఉపాధ్యక్షుడు కాంతరాజు, జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైకాపా ముఖ్య నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మోసపూరిత హామీలను ఇచ్చి ఏ ఒక్కటిని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని వారు ధ్వజమెత్తారు. ప్రతిసారి టిడిపి అధికారంలోకి రావడానికి చంద్రబాబు ఉత్తుత్తి హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని వారు గుర్తు చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో ఎకరా భూమిని 99 పైసలు ఇచ్చినటువంటి ఘనుడు ఎవరన్నా ఉన్నారు అంటే నారా లోకేష్ అని వారు తెలియపరచారు. రాబోయే ఎన్నికలలో జగనన్న సీఎం అయ్యేదాకా ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు సైనికుల పనిచేయాలని సూచించారు. జగనన్న సీఎం అయిన వెంటనే 2.0 అధికారం ఎలా ఉంటుందో ఇప్పుడు రెడ్ బుక్కు రాజ్యాంగం జరుగుతున్నట్లు పేర్కొన్నారు. జగన్ అధికారంలోకి వస్తే 2.0 అధికారం ఎలా ఉంటుందో చూపిస్తామని తెదేపా నాయకులను హెచ్చరించారు. వైసీపీ కార్యకర్తలకు బీమా సౌకర్యం అమలు చేసినట్లు పేర్కొన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలంటే డిజిటల్ ఐడెంటి కార్డు అప్లై చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు యంజారగౌడ్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి నారాయణప్ప,ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, ఎంపిటీసీలు నారాయణ గౌడ, కేంచప్ప, మాజీ డైరెక్టర్లు గగన, వీర క్యాతరాయప్ప, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న,, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షుడు గొల్లమారనపల్లి చిత్తన్న ,నియోజకవర్గ వైకాపా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ఆలదపల్లి కృష్ణమూర్తి,, జిల్లా ఎస్సీ సెల్ సభ్యులు బీడీ నరసింహమూర్తి,, మాజీ డీలర్ రంగనాథ్, బసవరాజు, మాజీ సర్పంచ్ ప్రసాద్,ఆటో తిప్పయ్య, సురేష్, నాగరాజు, లక్ష్మీనరసింహ, గోపి, జెకె నరసింహమూర్తి ,నంజుండి ,నాయకులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భోగి రామేశ్వర స్వామి దేవాలయంలో ప్రాణప్రతిష్ట కళ్యాణోత్సవం

మడకశిర ఫిబ్రవరి : 06 ప్రభాతవార్త:



పట్టణంలోని కోటవీధిలో వెలిసిన శ్రీ భోగి రామేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం నూతన ఉత్సవ మూర్తుల విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట, కళ్యాణోత్సవంను ఘనంగా నిర్వహించారు. అనంతరం నవగ్రహ హోమాలు, విశేషాలంకరణ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాల ను ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. అధిక సంఖ్యలో భక్తులు ప్రాణ ప్రతిష్ట మరియు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.

